




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 12 సంచిక : 260 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 25 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :260 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 25 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


వివరాలు 2లో..



## జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది

- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్న అంబటి
- అందుకే చంద్రబాబు వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శ
- చంద్రబాబు, లోకేష్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయిలో పెరిగిందని, దాని నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే భయం చంద్రబాబుకు పట్టుకుందని, అందుకే నిరంతరం వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబానికి పులివెందులలో ఎన్నడూ ఓడిపోయిన చరిత్ర లేదని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు నియంతలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, అధికారంలోకి వచ్చాక రూ. 3.5 లక్షల కోట్లు అప్పు తెచ్చిన కూటమి ప్రభుత్వం ఆ నిధులతో రాష్ట్రానికి

- మిగతా 2లో



## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 'జీరో'నే

- వైఎస్ కుటుంబ రక్త చరిత్ర తెలిసే.. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారన్న నారాయణ
- స్వచ్ఛ భారత్ నిధులను కూడా గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ
- ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడు కార్యక్రమం జరుగుతుందన్న మంత్రి

వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవరిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలుసని, జగన్ అండ్ కో ఎన్ని అసత్యాలు మాట్లాడినా జనం నమ్మే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా (జీరో) సీట్లు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. నెల్లూరు

- మిగతా 2లో

# ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం

- విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వ స్పష్టీకరణ
- పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం
- పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ
- యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం
- వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచారం వందశాతం అవాస్తవమని, కిట్ల పంపిణీని ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొన్ని అంతర్జాతీయ కారణాల వల్ల కిట్ల సరఫరాలో సుమారు నెల రోజుల జాప్యం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం నిజాయతీగా జాప్యం గురించి వెల్లడిస్తే, దానిని వక్రీకరించి అసలు కిట్లే ఇవ్వరంటూ వైసీపీ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమని విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో యూనిఫాం క్లాత్, బూట్లు, బ్యాగుల సరఫరా ఆలస్యమవుతోందని విద్యాశాఖ అధికారులు తెలిపినట్లు లోకేష్ వివరించారు. అయితే, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కచ్చితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వస్తువులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని లోకేష్ పేర్కొన్నారు.

## ఎబోలాపై ఏపీ ప్రభుత్వం దృష్టి.. విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా



- ఆఫ్రికా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఎబోలా కేసులు
- అక్కడి నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం
- ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాలపై కూడా నిఘా

- మిగతా 2లో

## విజయ్ గెలుపు ఒక 'సినిమా సునామీ'.. ఆ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు

- తమిళనాడులో అధికార, విపక్ష పార్టీల మధ్య మొదలైన మాటల యుద్ధం
- విజయ్ ప్రభుత్వం ఐదేళ్ల పాటు కొనసాగలేదన్న స్టాలిన్
- టీవీకే పార్టీ మేజిక్ ఫిగర్ మార్కును కూడా దాటలేక పోయిందని ఎద్దేవా

- మిగతా 2లో




## నిప్పులకొలిమిలా ఆంధ్రప్రదేశ్...

### తూర్పుగోదావరిలో 48.3 డిగ్రీలతో సీజన్ రికార్డు

- తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు
- మరో 3 రోజుల పాటు తీవ్ర వడగాల్పులు తప్పవని ఏపీఎస్డీఎంఏ హెచ్చరిక
- సోమవారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పుల అంచనా
- కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం ఉందని వెల్లడి

- మిగతా 2లో





## బలూచిస్థాన్‌లో రక్తపాతం..

పాక్ సైనికులు వెళుతున్న రైలుపై ఉగ్రదాడి.. 24 మంది మృతి

- క్వెట్టాలో జరిగిన ఉగ్రదాడిలో 24 మంది మృతి
- మృతుల్లో సైనిక సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు
- కారు బాంబుతో దాడి చేసినట్లు వెల్లడి

- మిగతా 2లో

## మూర్ఖులు ఎక్కడైనా ఉంటారు



- భారత పర్యటనలో ఉన్న రూబియో
- అమెరికాలో భారతీయ సమాజం గొప్పగా రాణిస్తోందని వ్యాఖ్య
- కొన్ని గంటల్లో ప్రపంచానికి ఒక శుభవార్త అందే అవకాశం ఉందన్న రూబియో

- మిగతా 2లో

### హర్మూజ్ జలసంధి తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి:

## అమెరికాతో ఇరాన్ డీల్?

- అమెరికా, ఇరాన్ మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి చర్చలు
- హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ సుముఖత
- ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షల ఎత్తివేతకు అమెరికా అంగీకారం
- అణు కార్యక్రమంపై ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న భిన్నాభిప్రాయాలు
- ఒప్పందంపై త్వరలోనే శుభవార్త ఉండొచ్చన్న అమెరికా విదేశాంగ మంత్రి

- మిగతా 2లో



### కర్ణాటకలో విషాదం... ఆల్చిప్పల కోసం

## నదిలో దిగి 8 మంది మృతి

- కర్ణాటక భట్కళ్‌లో నదిలో గల్లంతై 8 మంది మృతి
- ముత్యపు చిప్పల సేకరణకు వెళ్లగా పెరిగిన ప్రవాహంతో ప్రమాదం
- మృతుల్లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు
- మరో ముగ్గురి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం సిద్ధరామయ్య

- మిగతా 2లో




# బాదంపప్పు బాగోతాలు - 2

- “ఫేక్ ఫ్యామిలీ సర్టిఫికెట్” వెనుక దాగిన చీకటి ఒప్పందం..?
- భార్య పిల్లల హక్కులు మాయం చేసి... చెల్లికి సర్టిఫికెట్ ఎలా..?
- ప్రమాదంలో కుటుంబ పెద్ద మృతి... ఆ తర్వాత మొదలైన అసలు కథ..?
- భార్య పిల్లలను పక్కనబెట్టి చెల్లెలికి ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎలా..?
- “బాదంపప్పు” ఒత్తిడితోనే మాన్యువల్ సర్టిఫికెట్ జారీ అయ్యిందా..?
- ఎమ్మార్వో సునీల్ పాత్రపై పెరుగుతున్న అనుమానాలు..?
- రూ.5 లక్షల డీల్ జరిగిందనే ప్రచారం వెనుక నిజమేంటి..?
- చైతన్య, మోహన్, శ్రీను అనే “త్రిమూర్తులు” ఎవరి కోసం పనిచేశారు..?
- బాధిత కుటుంబాన్ని మౌనం పాటించేలా బెదిరింపులు వెళ్లాయా..?
- ఫ్యామిలీ సర్టిఫికెట్ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా..?

**ఓ మధ్యతరగతి కుటుంబ పెద్ద ప్రమాదంలో చనిపోతే... చట్టం ప్రకారం భార్య పిల్లలకు వెళ్లాల్సిన “ఫ్యామిలీ సర్టిఫికెట్”... ఎలా మృతుడి చెల్లెలి చేతికి చేరింది..? తాడేపల్లిగూడెంలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది..! “బాదంపప్పు”గా పేరుగాంచిన పోలీస్ అధికారి -- అప్పటి ఎమ్మార్వో సునీల్ -- టౌన్ పోలీస్ స్టేషన్ “త్రిమూర్తులు” కలిసి భారీ స్కెచ్ వేశారనే ఆరోపణలు ఇప్పుడు సంచలనం రేపుతున్నాయి..!**

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/ తాడేపల్లిగూడెం మే 23:**

తాడేపల్లిగూడెం... సాధారణంగా ప్రశాంతంగా కనిపించే ఈ పట్టణం వెనుక... ఇప్పుడు ఒక్కో కథ బయటకు వస్తుంటే ప్రజలు షాక్ అవుతున్నారు..! ఓ మధ్యతరగతి కుటుంబం... ఓ ప్రమాదం... ఓ దుర్మరణం... ఆ తర్వాత మొదలైన అధికార - పోలీస్ -- మధ్యవర్తుల చీకటి ఆట..! చట్టం ప్రకారం భార్య పిల్లలకు చెందాల్సిన “ఫ్యామిలీ సర్టిఫికెట్”... ఎలా మృతుడి చెల్లెలి చేతికి వెళ్లింది..? దాని వెనుక “బాదంపప్పు”గా పేరుగాంచిన పోలీస్ అధికారి పాత్ర ఏమిటి..? అప్పటి ఎమ్మార్వో సునీల్ ఎందుకు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాడు..? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు వెతికే ప్రయత్నమే... “పెన్ పవర్” ప్రత్యేక టీం దర్యాప్తు చేస్తుంది..!




ఉదయం పనికి వెళ్లిన వ్యక్తి... సాయంత్రానికి శవంగా మారాడు..! అది సాధారణ ఉదయం. మధ్యతరగతి కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఓ వ్యక్తి... ప్రతిరోజులానే ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. భార్యకు “వెళ్తా” అన్నాడు... పిల్లల్ని చూసి నవ్వాడు... ఇంకా కొద్దిసేపట్లో తిరిగి వస్తాననుకున్నాడు... కానీ... విధి వేరేలా తీర్పు చెప్పింది. అనుకోని రోడ్డు ప్రమాదంలో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఒక్కసారిగా ఆ కుటుంబం చీకట్లో మునిగిపోయింది. భార్య... ఇద్దరు చిన్న పిల్లలు... వారి భవిష్యత్తు ఒక్క క్షణంలో ప్రశ్నార్థకమైంది. ఇక్కడి వరకూ ఒక విషాద కథ... ఆ తర్వాత మొదలైంది అసలు క్రైమ్ స్టోరీ..! సాధారణంగా ఇలాంటి ఘటనల్లో చట్టం ప్రకారం మృతుడి భార్య, పిల్లలకే కుటుంబ హక్కులు వస్తాయి. ఇన్సూరెన్స్, ఆస్తులు, ప్రభుత్వ ప్రయోజనాలు... అన్నింటికీ “ఫ్యామిలీ సర్టిఫికెట్” కీలకం. అయితే... ఈ కేసులో కథ ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఎందుకంటే... భార్య పిల్లల పేర్లు ఉండాల్సిన చోట... ఆ సర్టిఫికెట్‌లో మృతుడి చెల్లెలి పేరు ప్రత్యక్షమైందనే సమాచారం ఇప్పుడు సంచలనం రేపుతోంది..! “మాన్యువల్ సర్టిఫికెట్” అనే పదమే ఇప్పుడు అనుమానాలకు కేంద్రం..! సాధారణంగా ఇప్పుడు ఎక్కువగా ఆన్‌లైన్ విధానంలో జారీ అయ్యే ఫ్యామిలీ సర్టిఫికెట్... ఈ కేసులో మాత్రం మాన్యువల్‌గా జారీ అయ్యిందనే ప్రచారం జరుగుతోంది.

**ఇక్కడే అసలు అనుమానాలు మొదలయ్యాయి..:** ఎవరి ఒత్తిడి..? ఎవరి ప్రభావం..? ఎవరి సిఫార్సు..? ఈ ప్రశ్నలన్నింటి మధ్య ఒక్క పేరు మళ్లీ మళ్లీ వినిపిస్తోంది --- “బాదంపప్పు” -- ఎమ్మార్వో సునీల్ మధ్య రహస్య సమన్వయం..? తాడేపల్లిగూడెం పరిధిలో “బాదంపప్పు”గా పేరుగాంచిన ఓ పోలీస్ అధికారి... తన పరిధిని దాటి రెవెన్యూ వ్యవస్థలో కూడా జోక్యం చేసుకున్నాడనే ఆరోపణలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యవహారంలో అప్పటి ఎమ్మార్వో సునీల్ పేరు కూడా కీలకంగా వినిపిస్తోంది.

స్థానిక వర్గాల సమాచారం ప్రకారం... మృతుడి కుటుంబానికి తెలియకుండానే... కొన్ని రహస్య సమావేశాలు జరిగాయని ప్రచారం. ఎమ్మార్వో కార్యాలయం... పోలీస్ స్టేషన్... మధ్యవర్తుల ఇళ్లలో జరిగిన చర్చల్లో... కొంతమంది కీలక వ్యక్తులు పాల్గొన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

**రూ.5 లక్షల డీల్ జరిగిందా..? :** ఈ వ్యవహారంలో అత్యంత సంచలన అంశం... డబ్బు. ప్రస్తుతం ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు చెబుతున్న మృతుడి చెల్లెలి వద్ద నుంచి... అక్షరాల రూ.5 లక్షలు వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం బయటకు వస్తోంది.

**ఈ డబ్బు ఎవరి చేతుల్లోకి వెళ్లింది..? :** మధ్యవర్తులు ఎవరు..? ఎవరెవరికి వాటాలు వెళ్లాయి..? అన్నది ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

**“త్రిమూర్తులు” పాత్రపై కొత్త అనుమానాలు..! :** ఈ కేసులో మరో కీలక కోణం కూడా ఇప్పుడు వెలుగులోకి వస్తోందని ప్రచారం. టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు చైతన్య, మోహన్, శ్రీను అనే “త్రిమూర్తులు” కూడా “బాదంపప్పు”కు బలమైన అండగా నిలిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బాధితులను స్టేషన్ పేరు చెప్పి భయపెట్టడం... :** “పై నుంచి ఒత్తిడి ఉంది” అంటూ హెచ్చరించడం... సెటిల్మెంట్ చర్చల్లో మధ్యవర్తిత్వం చేయడం... వంటి అంశాల్లో వీరి పేర్లు స్థానికంగా గట్టిగా వినిపిస్తున్నాయి. భార్య పిల్లల కన్నీళ్లపై ఎవరు రాజకీయం ఆడారు..? ఓ కుటుంబం దిక్కు కోల్పోయింది... భార్య భర్తను కోల్పోయింది... పిల్లలు తండ్రిని కోల్పోయారు... అలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సిన వ్యవస్థ... వారికే దూరమైందా..? అధికార ముసుగులో... పోలీస్ ప్రభావంలో... ఓ కుటుంబ హక్కులు కాజేయబడ్డాయా..? అనే ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెంలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

**ఉన్నతాధికారులు స్పందిస్తారా..? :** ఇప్పుడు అందరి చూపు ఒక్కటే --- ఈ వ్యవహారంపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందిస్తారా..? మాన్యువల్ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎలా జారీ అయ్యింది..? ఎవరి సిఫార్సుతో జరిగింది..? ఎందుకు భార్య పిల్లలను పక్కనబెట్టారు..? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంత జరుగుతున్నా స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియకుండానే జరుగుతున్నాయా... ? స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజకీయ నాయకుల చేతిలో కీలు బొమ్మగా మారిపోయారా...? ఇదే అదును గా చూసుకుని, రూలింగ్ పార్టీ నాయకుల అండదండలతో బాదం పప్పు టౌన్ పోలీస్ స్టేషన్ ను మాఫీయా డెన్ గా మార్చడంటే ... అలాగే పై అధికారులను బెదిరించే స్థాయి కి వెళ్లడంటే... ఆ టేబల్ కింద చేతివాటం మన బాదం పప్పుకు ఎంతుందో... అలాగే కూటమి నాయకుల సపోర్ట్ మన బాదం పప్పు కు ఎంతుందో అర్థం చేసుకోవచ్చు... ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే ఎందుకు నోరు మెదపడం లేదు.. ఆయన ఆంతర్యం ఏమిటీ..?

**ఎపిసోడ్ 12 లో**

**ఏల్లో యూట్యూబర్ల పై కేసులు ఎందుకు తొక్కి పెట్టారు...?**
**ఫోక్సో యాక్ట్ ప్రకారం**
**చట్టంలోని సెక్షన్ 23 ఏం చెబుతుంది... బాధిత మైనర్‌ను గుర్తించే విధంగా సమాచారాన్ని ప్రసారం చేయరాదని స్పష్టం ఉంది, ఈ నిబంధనలు తుంగలో తొక్కి, చట్టాన్ని ఉల్లంఘించి, స్థానిక ఎల్లో యూట్యూబర్లు వారి యూట్యూబ్ లలో ప్రసారం చేయడంతో అప్పటి సీ ఐ సుబ్రహ్మణ్యం సంబంధిత ఎల్లో యూట్యూబర్ల పై**
**ఫోక్సో కేసు నమోదు చేశారు..? ఆ సమయం లోనే సదరు సీ ఐ కి ట్రాన్స్ ఫర్ రావడం తో... ఆ కేసును ఎందుకు నీరు గర్చారు..?**
**ఎవరి ప్రోద్భలం తో ఆ ఫైల్ పక్కన పడేశారు...?**

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ‘జీరో’నే

**- మొదటి పేజి తరువాయి**

జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

గత వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించలేదో జగన్ సమాధానం చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను కూడా జగన్ సర్కార్ దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించి, ఎలాంటి అవినీతి లేకుండా నిజాయతీగా ఉద్యోగాలను కేటాయించిందని స్పష్టం చేశారు. ఇంత మంచి జరుగుతుంటే ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వంపై జగన్ అండ్ కో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ‘మహానాడు’ వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ఈసారి హైబ్రిడ్ విధానంలో (ప్రత్యక్షంగా, వర్చువల్ గా) మహానాడు ఉంటుందని... గతంలో మాదిరే రాజకీయ తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఈ వేదికపై మాట్లాడే పూర్తి అవకాశం కల్పిస్తామన్నారు. తన పర్యటనలో భాగంగా నెల్లూరు పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న మున్సిపల్ కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని నారాయణ సందర్శించారు. సామాన్య ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయంగా, స్విమ్మింగ్ పూల్‌తో సహా అన్ని రకాల ఆధునిక వసతులతో ఈ పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో నగరంలోని పలు మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి మారుస్తున్నామని, అలాగే ఏపీలోని 123 మున్సిపాలిటీల్లో రూ. 1,400 కోట్లతో డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. మంత్రి పర్యటనలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ గెలుపు ఒక ‘సినిమా సునామీ’.. ఆ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు

తమిళనాడు రాజకీయాల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత సరికొత్త యుద్ధం మొదలైంది. డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎం.కె.స్టాలిన్ ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నైలో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం అధికారంలో ఉన్న విజయ్ ప్రభుత్వం ఐదేళ్లపాటు పూర్తి కాలం కొనసాగలేదని, అది డీఎంకే దయాదాక్షిణ్యాలపైనే నడుస్తోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.తమిళనాడు ఎన్నికల ఫలితాలను ఒక రాజకీయ ప్రభంజనంగా తాను భావించడం లేదని, ఇదొక ‘సినిమా సునామీ’ మాత్రమేనని స్టాలిన్ అభివర్ణించారు. ఓటర్లు ఎలాంటి రాజకీయ విశ్వాసం లేదా సిద్ధాంతాలను చూసి టీవీకే పార్టీకి ఓటు వేయలేదని, కేవలం ఒక ప్రముఖ స్టార్ నటుడు పార్టీ పెట్టాడనే ఉత్సాహంతోనే విజయ్‌కు మద్దతు తెలిపారని అన్నారు. పిల్లలకు కొత్తగా ఆడుకునేందుకు ఒక ఆటవస్తువు దొరికితే ఎంత ఉత్సాహం చూపిస్తారో, ఇదీ అలాంటిదేనని... కొన్ని రోజుల్లోనే ఆ ఆటవస్తువుపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు. ఒక బిడ్డ తన తల్లి కోసం వెతికినట్టు, తమిళనాడు ఓటర్లు త్వరలోనే మళ్లీ డీఎంకే కోసం వెతకడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేజిక్ ఫిగర్ అంశాన్ని స్టాలిన్ ప్రధానంగా ప్రస్తావించారు. టీవీకే పార్టీ సొంతంగా

మేజిక్ ఫిగర్ అయిన 118 సీట్ల మార్కును దాటడంలో పూర్తిగా విఫలమైందని గుర్తుచేశారు. కనీస మెజారిటీ కూడా సాధించలేకపోయిన ఆ ప్రభుత్వం, ఈ రోజు డీఎంకే కూటమిలోని పార్టీల మద్దతు వల్లే మనుగడ సాగిస్తోందని, ఏ క్షణమైనా ఈ ప్రభుత్వం కూలిపోవచ్చని హెచ్చరించారు. డీఎంకేను చీల్చేందుకు తెరవెనుక తీవ్ర ప్రయత్నాలు జరిగాయని, కానీ అవి విఫలమయ్యాయని చెప్పారు. కమ్యూనిస్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎంఎల్ వంటి పార్టీలు మొదట టీవీకే ప్రభుత్వానికి బయటి నుంచి మాత్రమే మద్దతు ఇస్తామని చెప్పి, ఆ తర్వాత క్యాబినెట్‌లో చేరడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి అత్యంత అస్థిరంగా ఉందని వ్యాఖ్యానించారు.

## మూర్ఖులు ఎక్కడైనా ఉంటారు

భారత పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కలిసి న్యూఢిల్లీలో నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పలు విషయాలను పంచుకున్నారు.

అమెరికాలో భారతీయులపై జరుగుతున్న జాత్యహంకార దాడులపై రూబియో స్పందించారు. అమెరికా సమాజంలోని జాత్యహంకారమే ఈ దాడులకు కారణమనే వాదనను తోసిపుచ్చారు. “ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారు, కొన్ని సంఘటనల ఆధారంగా మొత్తం దేశాన్ని అంచనా వేయలేము” అని వ్యాఖ్యానించారు. అమెరికాలో భారతీయ సమాజం అత్యంత విజయవంతమైన, గౌరవప్రదమైన సమాజంగా ఉందని, వ్యాపారం, సాంకేతికత, వైద్య రంగాల్లో అద్భుతంగా రాణిస్తోందని కొనియాడారు.మరోవైపు, ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి రాబోయే కొన్ని గంటల్లో ప్రపంచానికి ఒక శుభవార్త అందే అవకాశం ఉందని రూబియో వెల్లడించారు. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడికి ప్రతిస్పందనగా ఇరాన్ చాలా వరకు దిగ్బంధించిన హోర్ముజ్ జలసంధిపై ఉన్న ఆందోళనలను ఈ కుదురుతున్న శాంతి ఒప్పందం పరిష్కరిస్తుందన్నారు. ఇరాన్ అణ్వాయుధం గురించి ఇకపై భయపడాల్సిన అవసరం లేని ప్రపంచంలోకి మనం అడుగుపెట్టబోతున్నామని చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ కూడా ఇరాన్‌తో శాంతి చర్చలపై పాజిటివ్ పోస్ట్ చేసిన నేపథ్యంలో రూబియో వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## కర్ణాటకలో విషాదం... ఆల్చిప్పల కోసం నదిలో దిగి 8 మంది మృతి

కర్ణాటకలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఉత్తర కన్నడ జిల్లా భట్కళ్ తాలూకాలోని వెంకటాపుర నదిలో ముత్యపు చిప్పలు సేకరించేందుకు వెళ్లిన 14 మందిలో 8 మంది నీటిలో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురి ఆచూకీ లభించకపోవడంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో ముగ్గురిని సురక్షితంగా కాపాడారు.

వివరాల్లోకి వెళ్తే, శిరాలి ప్రాంతంలోని పడుశిరాలి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఆదివారం వెంకటాపుర నదిలో ముత్యపు చిప్పలు (ఆల్చిప్పలు) సేకరించేందుకు వెళ్లారు. ఇటీవల కురిసిన వర్షాలకు నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో వారు అదుపుతప్పి కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, భట్కళ్ గ్రామీణ పోలీసులు, సహాయక బృందాలు రంగంలోకి దిగాయి.

ఈ దుర్ఘటనలో మరణించినవారిని లక్ష్మీ మహాదేవ నాయక్ (38), లక్ష్మీ శివరామ్ నాయక్ (39), ఉమేష్ మంజునాథ్ నాయక్ (42), మస్తమ్మ మంజునాథ్ నాయక్ (43), లక్ష్మీ అన్నప్ప నాయక్ (44), జ్యోతి నాగప్ప నాయక్ (37), మాలతి జట్టప్ప నాయక్ (38)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. వీరి మృతదేహాలను వెలికితీసి భట్కళ్, మురుడేశ్వర్‌లోని ఆసుపత్రులకు తరలించారు. మరో ముగ్గురు మాదేవ జట్టప్ప నాయక్ (52), మంజమ్మ గొట్ట నాయక్ (50), నాగరత్న పరమేశ్వర్ నాయక్ (40) కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన ఇద్దరు మహిళలను మెరుగైన చికిత్స కోసం ఉడుపిలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# ఎడిటర్ వ్యూ

## నిప్పులకొలిమిలా ఆంధ్రప్రదేశ్... తూర్పుగోదావరిలో 48.3 డిగ్రీలతో సీజన్ రికార్డు

ఆంధ్రప్రదేశ్‌లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలను నమోదు చేస్తున్నాడు. ఆదివారం (మే 24) తూర్పుగోదావరి జిల్లా చిట్యాల వద్ద ఈ సీజన్‌లోనే అత్యధికంగా 48.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటాయి. తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురంలో 48.3, ఉండ్రాజవరంలో 48.1 డిగ్రీలు నమోదవగా, పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి, ఇరగవరం, తణుకులో 48.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలోనూ 48.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా కుక్కునూరులో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల తీవ్రత కనిపించింది. వీటితో పాటు కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని అనేక మండలాల్లో 44 నుంచి 47 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో 46.2, కాకినాడ జిల్లా కాజులూరులో 46.5, ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో 45.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.సోమవారం (మే 25) కూడా ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాష్ట్రంలోని 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా కోనసీమ, గోదావరి జిల్లాలు, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 నుంచి 47 డిగ్రీల వరకు చేరవచ్చని హెచ్చరించింది. విజయనగరం, మన్యం, కాకినాడ, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో 43 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఒకవైపు ఎండలు మండిపోతున్నా, మరోవైపు ద్రోణి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని హెచ్చరికలు జారీ చేశారు.

## ఎబోలాపై ఏపీ ప్రభుత్వం దృష్టి.. విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా

ఆఫ్రికా దేశాలలో ఎబోలా వైరస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ముఖ్యంగా ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా, సూడాన్ వంటి దేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలోని అంతర్జాతీయ ప్రయాణాలు జరిగే విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ విమానాశ్రయాలపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ వ్యవహారంపై అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎబోలా వైరస్ నియంత్రణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కేవలం విమానాశ్రయాలే కాకుండా, రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులు, అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాల్లోనూ నిఘా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులలో ఎవరికైనా ఎబోలా వైరస్ లక్షణాలు కనిపిస్తే, వారిని తక్షణమే ఐసోలేట్ చేసి క్వారంటైన్‌కు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తంగా ఉండటం అవసరమని అధికారులు పేర్కొంటున్నారు.

## బలూచిస్థాన్‌లో రక్తపాతం..

పాకిస్థాన్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో సైనిక సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న రైలును లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కనీసం 24 మంది మరణించగా, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో సైనికులు కూడా ఉన్నట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు.

బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో ఆదివారం ఈ దాడి జరిగింది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ రైలులో సైనికులు, వారి కుటుంబసభ్యులు ఉన్నారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న బక్రీద్ పండుగ కోసం వీరంతా తమ స్వస్థలాలకు పయనమయ్యారు. రైలు క్వెట్టాలోని చమన్ పట్టక్ వద్ద సిగ్నల్ దాటుతున్న సమయంలో పేలుడు పదార్థాలతో నింపిన కారుతో ఒక బోగీని ఉగ్రవాదులు ఢీకొట్టారు. దీంతో భారీ పేలుడు సంభవించిందని అధికారులు తెలిపారు.ఈ పేలుడు తీవ్రతకు రైలు బోగీ నుజ్జునుజ్జయి పక్కకు ఒరిగిపోయింది. పలు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. రక్తంతో తడిసిన బాధితులను స్ట్రెచర్లపై తరలిస్తున్న దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించాయి.విస్తీర్ణంలో పాకిస్థాన్‌లోనే అతిపెద్ద ప్రావిన్స్ అయినప్పటికీ, బలూచిస్థాన్ అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉంది. ఈ ప్రావిన్స్‌లోని సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం దోచుకుంటోందని, స్థానిక ప్రజలకు ప్రయోజనాలు కల్పించడం లేదని బలూచ్ వేర్పాటువాద గ్రూపులు చాలాకాలంగా ఆరోపిస్తున్నాయి.

## హర్మూజ్ జలసంధి తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి: అమెరికాతో ఇరాన్ డీల్?

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన అమెరికా, ఇరాన్ మధ్య వివాదానికి తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాలు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి దగ్గరగా ఉన్నాయని, దీనికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన చమురును అమ్ముకోవడానికి అనుమతించడం, కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం, వివాదాస్పద అణు కార్యక్రమాన్ని నిలువరించడం వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం.

ఆక్సియోస్ (ూాఇఱశీం) కథనం ప్రకారం ఈ 60 రోజుల ఒప్పందంలో భాగంగా హర్మూజ్ జలసంధిని ఎలాంటి సుంకాలు లేకుండా తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. నౌకల స్వేచ్ఛా రాకపోకల కోసం అక్కడ ఏర్పాటు చేసిన మైన్‌లను తొలగించనుంది. దీనికి బదులుగా, అమెరికా ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని ఎత్తివేయనుంది. ఇరాన్ చమురు అమ్మకాలకు వీలుగా కొన్ని ఆంక్షలను సడలించడంతో పాటు స్తంభింపజేసిన ఇరాన్ నిధులను కూడా విడుదల చేయనుంది.అయితే, ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన ఇరాన్ అణు కార్యక్రమంపై మాత్రం ఇరు దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అణ్వాయుధాలను తయారు చేయబోమని, యురేనియం శుద్ధిని నిలిపివేస్తామని ఇరాన్ హామీ ఇవ్వాలని ఒప్పంద ముసాయిదాలో ఉన్నట్లు ‘ఆక్సియోస్’ పేర్కొంది. కానీ, ప్రాథమిక చర్చల్లో అణు కార్యక్రమం అంశం ఉండదని ఇరాన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇరుపక్షాలు ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చిన తర్వాతే ఈ క్లిష్టమైన అంశంపై చర్చిస్తారని ‘న్యూయార్క్ టైమ్స్’ కూడా నివేదించింది.భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఈ ఒప్పందంపై కొన్ని గంటల్లో ప్రపంచం ఒక శుభవార్త వినే అవకాశం ఉందని ఆదివారం ఢిల్లీలో వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఒప్పందం చాలావరకు కొలిక్కి వచ్చిందని, అయితే తుదిరూపు రావాల్సి ఉందని తెలిపారు. మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ మాట్లాడుతూ.. అమెరికాతో సానుకూల వాతావరణం ఏర్పడుతు న్నప్పటికీ, కీలక అంశాలపై ఒప్పందం కుదురుతుందని చెప్పలేమన్నారు.ఈ చర్చలకు మధ్యవర్తి త్వం వహించిన పాకిస్థాన్, త్వరలోనే మరో విడత చర్చలు నిర్వహించాలని ఆశిస్తున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ ఒకవేళ అమెరికా మళ్లీ యుద్ధాన్ని ప్రారంభిస్తే ఇదివరకటి కంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఇరాన్ చీఫ్ నెగోషియేటర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ హెచ్చరించడం ఉద్రిక్తతల తీవ్రతకు అద్దం పడుతోంది.

## జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది

**- మొదటి పేజి తరువాయి**

ఏం చేసిందని అంబటి ప్రశ్నించారు. వైసీపీని తిట్టడం తప్ప వీరికి పాలన చేతకావడం లేదన్నారు. రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధర లేదని... మొక్కజొన్న ధరలపై ప్రశ్నిస్తే గోడౌన్లపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యుద్ధాల నెపంతో పెరిగిన నిత్యావసరాల ధరలను తగ్గించి ప్రజలపై భారం పడకుండా చూసే కనీస ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయడం లేదని, చంద్రబాబు, లోకేష్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రత్యేక వేదిక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 24 :** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహించనుంది. ఈ కార్యక్ర మానికి జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించనున్నారు.
జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమాలు కొనసాగను న్నాయి. రెవెన్యూ శాఖ అధికారులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికా రులు కూడా హాజరై ప్రజల సమస్యలను పరిశీలించనున్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదు ల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచేం దుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువ చ్చిన 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, అలాగే వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఇప్పటివరకు వివిధ శాఖలకు అందిన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తమ శాఖల నివేదికలతో నిర్ణీత సమయానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

# గిరిజనులకు సైబర్ నేరాలపై అవగాహన...!

కొయ్యూరు వారపు సంతలో ర్యాలీ నిర్వహించిన పోలీసులు



**కొయ్యూరు, పెన్ పవర్ మే 24 :** కొయ్యూరు వారపు సంతకు వచ్చినగిరిజనులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆదివారం రాజేంద్రపాలెం వారపు సంతలో సీఐ ఎస్సై మంప సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంతకు వచ్చిన మారుమూల గ్రామాల ప్రజలకు సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, గంజాయి చట్టాలపై అవగాహన కల్పించారు.
సైబర్ మోసాల పట్లఅప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు , బ్యాంక్ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించి, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలియజేశారు.
అదేవిధంగా రోడ్డుప్రమాదాలనునివారించేందుకు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా చట్ట విరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.
అనంతరం మహిళలపై నేరాల నిరోధక అవగాహనలో భాగంగా కొయ్యూరు సంత నుండి దొడ్డవరం జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ ప్రిలిమ్స్ ప్రశాంతం.



కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 24 :** జిల్లాలో ఆదివారం నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష–2026 ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్ర శాంత వాతావరణంలో విజయవంతంగా ముగి సింది. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 పరీ క్షా కేంద్రాల్లో రెండు విడతల్లో పరీక్షలు నిర్వహిం చగా, వేలాది మంది అభ్యర్థులు హాజరయ్యా రు. అధికారుల వివరాల ప్రకారం మొత్తం 7,763 మంది అభ్యర్థులకు గాను ఉదయం నిర్వహిం చిన తొలి సెషన్‌కు 4,755 మంది హాజరై 61.25 శాతం నమోదు కాగా, 3,008 మంది గైర్హాజర య్యారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెషన్‌లో 4,696 మంది అభ్యర్థులు హాజరై 60.49 శాతం హాజరు నమోదైంది. ఈ సెషన్‌కు 3,067 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుం డా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేప ట్టింది. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయడంతో పాటు అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. అన్ని కేంద్రాల్లో అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించా రు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఆదివారం ఉదయం మద్దిలపాలెంలోని వి.ఎస్. కళాశాల, ఎం.వి.పి. ప్రాంతంలోని గాయ త్రి విద్యా కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శిం చి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలకు హాజరై న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మత్స్యకారుడికి



వాసుపల్లి ఆర్థిక సాయం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 24 :** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మత్స్యకార నాయకుడికి దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆర్థిక సహాయం అందజేశారు. ఉప్పాడ ప్రాంతంలోని మంగమారిపేటకు చెం దిన 14 గ్రామాల ప్రెసిడెంట్ దూడ అచ్చయ్య రావు జగన్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని బీచ్ రోడ్డులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ ఆసు పత్రికి వెళ్లి అచ్చయ్యరావును పరామర్శించా రు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకుని మెరుగైన వైద్యం పొందాలని సూచిం చారు. వైద్య ఖర్చుల నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారులు తనకు కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి ఎలాంటి ఇబ్బందు లు వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. ఉప్పాడ ప్రాంత ప్రజలు, ఎర్నిమాంబ ఆలయ చైర్మన్‌గా అచ్చయ్యరావు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్ఈసీ సభ్యుడు డాక్టర్ జహీర్ అహ్మద్, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు వాసుపల్లి ధనరాజు, గంటా దాసు, సూరడ లక్ష్మణరావు వైట్, 18వ వార్డు అధ్యక్షుడు ఉమ్మడి కళ్యాణ్, మరుపల్లి పరదేశి, ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 24:** తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సంక్షేమం ప్రజలకు చేరువవుతోందని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. మహానాడు సందర్భంగా మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పుట్టిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల గుండెచప్పుడుగా మారిందన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి తెదేపా విశేష కృషి చేస్తుందన్నారు. మహానాడు పసుపు పండగ విజయవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, తెలుగు రైతు మండల అధ్యక్షుడు వండలం బాలయ్య, టిఎన్ఎస్ఎఫ్ నేతలు దయామణి, కళ్యాణి, తెదేపా ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియాలో భాగంగా సైకిల్ ర్యాలీ



- సైకిల్ ర్యాలీ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఇస్తుంది.
- జి/198 సిఆర్పిఎఫ్ బెటాలియన్ కంపెనీ కమాండర్ పీ.కే దాస్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 24.** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు జి/198 బెటాలియన్ కంపెనీ కమాండర్ పీ. కే దాస్ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిఆర్పిఎఫ్ జి/198 బెటాలియన్ కమాండెంట్ ఫలట్ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమం ద్వారా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఫిట్ ఇండియా కార్యక్రమం సైకిల్ ర్యాలీతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మండల కేంద్రం నుండి సెల్లుమ్ నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వం ఫిట్ ఇండియా కార్యక్రమం నిర్వహిస్తుంది. కాగా ఆధునిక జీవనశైలిలో వ్యాయమం తగ్గిపోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రోజు కొంత సమయం కేటాయించి సైక్లింగ్ చేస్తే శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి తోడ్పడుతుందని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రోజువారి ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతిరోజు వ్యాయామంతో పాటు, క్రీడల వైపు మళ్లించడానికి పోలీసు అధికారుల కృషి హర్షణీయం.

# లక్ష్మీపురంలో ఘనంగా యామిని ఆఫ్ సారీ వేడుక పాల్గొన్న సిరమ్మ



**భీమిలి, పెన్ పవర్, మే 24 :** భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీ బోని రాంబాబు, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె చి. యామిని ఆఫ్ సారీ కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వాతావర ణంలో జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రజాప్ర తినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని చిన్నారికి ఆశీర్వాదాలు అందజేశారు. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు కార్యక్రమానికి హాజరై చి. యామినిని ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు గాడు శ్రీను, మండల వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, స్థానిక ప్రజాప్రతిని ధులు, పార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి ఆయన స్వయంగా వినతులు స్వీకరించారు. కొందరు ప్రజలు తాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ , తదితర శాఖల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దర్బార్‌కు వచ్చిన వినతుల్లో అత్యధికంగా భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులే ఉన్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాలు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేకమంది పేదల భూములు ఇతరుల పేర్లకు మార్పిడి అయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, రెవెన్యూ అధికారులతో మాట్లాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. విద్య, వైద్యం,ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక పాలన అందిస్తామని పునరుద్ఘాటించారు. "సమస్య ఏదైనా సరే, నేరుగా నా దృష్టికి తీసుకురండి" అని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోటబొమ్మాళి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సనపల రమేష్

ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు

**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** కోటబొమ్మాళి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సనపల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నో ఏళ్ల తర్వాత కోటబొమ్మాలి మండల ప్రెస్ క్లబ్ కి ఆదివారం ఎన్నికలు నిర్వహించడంతో సందడి నెలకొంది. పాత్రికేయులంతా ఐక్యంగా ముందుకు రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. టెక్కలి ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించి పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు.
ఈ ఎన్నికల్లో సనపల రమేష్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా ,ప్రధాన కార్యదర్శిగా విశాలాంధ్ర దినపత్రికకు చెందిన సీనియర్ పాత్రికేయులు తిర్లంగి రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షునిగా ఆంధ్రప్రభ దినపత్రిక పాత్రికేయులు గేదెల పాపారావు, జాయింట్ కార్యదర్శిగా సూర్య దినపత్రిక విలేఖరి జి. అప్పన్న, కోశాధికారిగా ప్రజాశక్తి దినపత్రిక విలేఖరి బి తేజేశ్వరరావు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారునిగా వార్త దినపత్రిక పాత్రికేయులు కేశవ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించగా, కార్యవర్గ సభ్యులుగా మీ 24 న్యూస్‌కు చెందిన డబ్బీరు వెంకటరమణమూర్తి, జనం పత్రిక విలేఖరి రొక్కం రమేష్, జయం పత్రికకు చెందిన ఎస్‌పీఎన్ రాజు, డెక్కన్ న్యూస్ పాత్రికేయులు కె. లచ్చన్న



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ కోటబొమ్మాలి ప్రాంతంలో పాత్రికేయుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కొత్త కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. కొత్త నాయకత్వంతో ప్రెస్‌క్లబ్ కార్యకలాపాలు మరింత చురుకుగా సాగుతాయని అన్నారు.

## విద్యార్థులకు పరుగు పందెం పోటీలు



**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** నందిగాం శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు జూనియర్ ,సీనియర్స్ విభాగాల్లో ఈ పోటీ నిర్వహించామని గ్రంథాలయ అధికారి ఎస్ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ పోటీల్లో 22 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి అచ్చన్న

- టెక్కలి మండలానికి చెందిన నలుగురికి రూ. 2.42 లక్షల ఆర్థిక సాయం



**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** కోటబొమ్మాలి మండలం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న టెక్కలి మండలానికి చెందిన నలుగురు బాధితులకు మొత్తం రూ. 2,42,587 ల ఆర్థిక సాయాన్ని ఆయన అందజేశారు. పి. తులసి లక్ష్మి – రూ. 64,579, ఎం. మహాలక్ష్మి – రూ. 61,529, ఎస్. విమలకుమారి – రూ. 66,280, పి. శివసాయి – రూ. 50,019/– చెక్కులు అందుకున్న అనంతరం లబ్ధిదారులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు మంత్రి దేవుడిలా అండగా నిలిచారు అంటూ మంత్రి అచ్చెన్నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## నౌపడ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995–96 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 30 ఏళ్లు తరువాత జరిగిన ఈ అపూర్వ సమ్మేళనంకి ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా నౌపడ చేరుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సందడి చేశారు. ఆ పాత మధుర జ్ఞాపకాలు మర్చిపోలేనివని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే కుటుంబ విషయాలు, వ్యాపార విషయాలు, ఉద్యోగ విషయాలు చర్చించుకున్నారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. అంతకుముందు చనిపోయిన తోటి విద్యార్థుల మృతికి సంతాపం ప్రకటించారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** సంతబొమ్మాలి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా ఆదివారం హై స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీ లు నిర్వహించారు. అలాగే గ్రంథాలయ నిరంతర పాఠకుడు పందిరి నారాయణ ఎస్టిడి ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా గ్రంథాలయ అధికారి కే రామకృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల మ్యాథ్స్ ఉపాధ్యాయులు హేమ సుందర్ రావు, రీడర్స్ ఉమామహేశ్వరరావు, తిరుపతిరావు, సాత్విక్ చైతన్య, ధనుంజయ్, పవన్ కుమార్ సహాయకులు బాబురావు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చన్న ను మర్యాదపూర్వకంగా గణపతి శర్మ

**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** కోటబొమ్మాళి మండల కేంద్రం లోని కొత్తమ్మ తల్లి ఆలయ ప్రధాన అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్. గణపతి శర్మ
సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన దరిమిలా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్న నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. కోటబొమ్మాలి మండలం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి తన నియామకానికి కృషిచేసిన మంత్రి అచ్చన్న నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు గణపతి శర్మను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి



నాయకులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో సంతబొమ్మాళి వాసి అదృశ్యం

**కేంద్ర మంత్రి రామోహన్ నాయుడుకు మొర పెట్టుకున్న కుటుంబసభ్యులు**


**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ ఆర్.మరువాడ గ్రామానికి చెందిన పాల ఈశ్వరరావు రెడ్డి దుబాయ్ లో అదృశ్యం అయినట్లు భార్య భారతి ఆదివారం తెలిపారు. భార్య కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 15 తేదీన హైదరాబాద్ నుండి దుబాయ్ కు కూలీ పనులు నిమిత్తం ఈశ్వరరావు స్థానిక ఏజెంట్ ద్వారా వెళ్లారు. 16 తేదీన మెడికల్ నిమత్తం దుబాయ్ లో ఏజెంట్ ద్వారా వెళ్లినట్లు ఫోన్ ద్వారా ఆయన చెప్పారు. ఆ రోజు నుండి రెండు మూడు సార్లు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేసి అరబ్ లు మాట్లాడి పెట్టేస్తున్నారు .తరువాత రోజు నుండి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. తన భర్త కూడా ఇంటికి ఫోన్ చేయడం లేదని భార్య తెలిపింది. ఈ విషయం పై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు కలిసి తమ గోడును చెప్పగా వారున్యాయంచేస్తామని హామీ ఇచ్చారని భార్య పార్వతి తెలిపింది. తన భర్త ఆచూకీ కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు న్యాయం చేస్తారని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. తప్పిపోయిన ఈశ్వర రావు కు భార్య భారతి, తల్లిదండ్రులు ఆదినారాయణ,గారమ్మ, కుమారుడు అరవింద్ రెడ్డి, కుమార్తె దర్శిని ఉన్నారు. కుటుంబం



పెద్ద దిక్కు కనిపించక పోవడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు విలపిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

-తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేసుకునే పండుగ మహానాడు :మొల్లి పెంటిరాజు



**గాజువాక : పెన్ పవర్ , మే24:**మహావిశాఖ నగరపాలక సంస్థ 75 వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షత 75వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పల రాజు వహించారు.
ఈ సందర్భంగా విశాఖ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, ఏపీ జి అండ్ బిసి డైరెక్టర్ మొల్లి పెంటిరాజ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మహానాడు పండుగ లాంటిదని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఈ కార్యక్రమం జరుగుతుందని, దీనికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి క్లస్టర్ పరిధిలో పార్టీ నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావులి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పొదుపు చర్యల్లో భాగంగా మహానాడు – 2026కార్యక్రమం మా 75 వార్డు పరిధిలో నెల్లిముక్కు, జీవీఎంసీ కళ్యాణమండపం నందు మే 27, 28 తేదీలలో జరుపనున్నాము.
ఈ కార్యక్రమం వార్డు కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్నామని, ముఖ్యంగా మహానాడు తీర్మానాలలో భాగంగా నియోజకవర్గంలో 75 వార్డు నుండి, పెదగంట్యాడ లో పాలిటెక్నిక్ కళాశాలఏర్పాటునుస్వాగతిస్తున్నామని ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం కాకుండా రక్షించి, ఆర్థికంగా సహాయం అందించడం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, గత 7 సంవత్సరాలుగా స్టీల్ ప్లాంట్లో ఎటువంటి నియామకాలు జరగలేదని, ఆర్ నెంబర్ కలిగిన నిర్వాసితులకు వెంటనే స్పెషల్ రిక్రూమెంట్ ద్వారా నియామకాలు జరపాలని, కాంట్రాక్టు పనులలో స్థానికేతరలను తొలగించి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పెదగంట్యాడ పారిశ్రామి ప్రాంతంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి, పెదగంట్యాడ ప్రాథమిక ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా విస్తరించుటకు, యారాడలో 570 ఎకరాల్లో ఏదైతే ఐటి హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు,గ్రేటర్ పరిధిలో 120 నుంచి 150 వార్డులు పెంచిన చర్యలు తీసుకోవాలని, తీర్మాన ప్రతిపాదనలను తెలియజేశారు.
75 వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఈ తీర్మానాలను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావు కి తెలియజేసింది అని తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ సహకరించాలని, క్రియాశీలక సభ్యులు, నాయకులు, నియోజకవర్గ, జిల్లా, మండల స్థాయి నాయకులందరూ పాల్గొని, మహానాడు – 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, గాజువాక నియోజవర్గ యస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, జిల్లా కార్యదర్శి కణితి సన్యాసమ్మ, కో క్లస్టర్ పిట్ట పావని రెడ్డి, దొమ్మేటి సోమినాయుడు, మొల్లి నరసింహ రాజు, సాలీనా ఈశ్వరరావు, పిన్నింటి భాస్కర్, శివ శంకర్, మొల్లి రమణ, మొల్లి అప్పలనాయుడు, టేకేటి అప్పారావు, యలమంచిలి అప్పలనాయుడు, మొల్లి అప్పారావు, నీలాపు అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి,టిఎన్ఎస్ఎఫ్ నేతల సహృదయ సహాయం

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 24**:జీకే వీధి పంచాయతీ పరిధిలోని 20వ బూత్ కన్వీనర్ మనుగూరు చిన్నబ్బాయి సతీమణి మనుగూరు సరోజిని అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.5,000లను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, టీఎన్ఎస్ఎఫ్ నేతలు వండలం దయామణి, ముక్కలి కళ్యాణి, మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలిలో ఎమ్మెల్సీ దువ్వాడ తాగునీరు సరఫరా




**టెక్కలి, పెన్ పవర్ మే 24 :** టెక్కలి గొల్ల వీధి, ఎన్టీఆర్ కాలనీ లలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆదేశాలతో ఆయన అనుచరులు ఆదివారం ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా చేశారు. టెక్కలి లోని పలు వీధుల్లో తాగునీటి సమస్యపై ఆయన స్పందించి తన సొంత డబ్బుతో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మహిళలు ఎమ్మెల్సీ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పేరాడ తిలక్ కూడా శనివారం నుంచి పలు వీధుల్లో ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు దువ్వాడ, పేరాడ లు పోటాపోటీగా టెక్కలిలో తాగునీరు సరఫరా చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## నేటి నుంచి పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు.


హాజరుకానున్న 1017 మంది విద్యార్థినీ విద్యార్థులు.

**చింతపల్లి పెన్ పవర్ మే 23.** నేటి నుంచి ( సోమవారం) పది సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షకు 1017 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల కొరకు చింతపల్లిలో ఐదు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాఠశాల బాలురు 1,2 మరియు సెయింట్ ఆన్స్ పాఠశాలలలో పరీక్షల నిర్వహణకు సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలతో పాటు దూరవిద్యలో ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. 1017 మంది విద్యార్థినీ విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నారు అంటే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఏమాత్రం ఉత్తీర్ణత శాతం బాగోలేదని తెలుస్తోంది. సప్లమెంటరీ పరీక్షలలోనైన విద్యార్థినీ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులై ఉన్నత విద్యకు వెళ్లాలని తల్లిదండ్రులు ఆశావహులు కోరుతున్నారు.

# మహానాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక నిర్వహించాలి :ప్రసాదుల

**గాజువాక:పెన్ పవర్,మే24:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పిలుపుమేరకు క్లస్టర్ స్థాయిలో జరుగుతున్న మహానాడు 27 ,28 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ కోరారు. గాజువాక పార్టీ కార్యాలయంలో క్లస్టర్ మరియు వార్డ్ అధ్యక్షులతో అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లస్టర్ స్థాయిలో మహానాడు నిర్వహించి ప్రజలకు కూటమి ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గ నలుమూల 250 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంట్రాజు, 78వ ఇన్చార్జ్ కోగంటి దీప్తి, 75వ అధ్యక్షుడు నమ్మి అప్పారావు ,71 వార్డ్ అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు ,70 ఆరో వార్డు అధ్యక్షుడు జుట్టుకు రాజు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ,66వ క్లస్టర్ ఇన్చార్జి, 75 వార్డ్ ప్రధాన కార్యదర్శి ముల్కపల్లి పంటయ్య గాజువాక ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, 71 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ పట్నాయక్,74 వ వార్డు క్లస్టర్ ఇంచార్జి దువ్వి శీను,78వ టిడిపి అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, 66వ ప్రధాన కార్యదర్శి ఎం డి మూర్తుజా, 76వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ కే శివశంకర్,75 వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకుటి అప్పలరాజు,నక్క రాజారావు తదితరులు పాల్గొన్నారు.






# దుచ్చరపాలెంలో విరబూసిన బ్రహ్మ కమలం పుష్పాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 24:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం గ్రామంలో అరుదైన బ్రహ్మ కమలం పుష్పాలు విరబూసి స్థానికులను ఆకట్టుకున్నాయి. గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సాగిన లక్ష్మణరావు నివాస గృహంలో ఈ పుష్పాలు వికసించాయి.తెల్లని వర్ణంలో ఎంతో ఆహ్లాదకరంగా వికసించిన బ్రహ్మ కమలాలను చూసేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపుతున్నారు. రాత్రివేళల్లో మాత్రమే వికసించే ఈ పుష్పాలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కూడా ఉందని స్థానికులు పేర్కొన్నారు.అరుదుగా పూసే బ్రహ్మ కమలం పుష్పాలు ఇంటిలో వికసించడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయుడు సాగిన లక్ష్మణరావు తెలిపారు. ప్రస్తుతం ఈ పుష్పాల అందాలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమం

- **అంబేద్కర్ జీవిత చరిత్రపై, ఆదివాసి హక్కులు చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.**
- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ.**
- **అంబేద్కర్ ఆశయ సాధన సమితి అల్లూరి జిల్లా అధ్యక్షులు వెచ్చంగి బాలకృష్ణ.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 24.**భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అంబేద్కర్ ఆశయ సాధన సమితి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వెచ్చంగి బాలకృష్ణ అన్నారు. ముంచంగిపుట్టు మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ కేంద్రంలో ఆదివారం భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంతో పాటు అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆదివాసి హక్కులు చట్టాలు సంస్కృతి సాంప్రదాయాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు, వాటి ప్రాముఖ్యత, హక్కులు, విధులు, ప్రభుత్వ వ్యవస్థల పనితీరుపై ప్రతి పౌరుడు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉంటే హక్కుల పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యత యుతమైన పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. ఆదివాసి హక్కులు, చట్టాలు, సంస్కృతి సాంప్రదాయాలపై ప్రతి ఆదివాసి అవగాహన కలిగి వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు రొబ్బ చంద్రశేఖర్ మాస్టారు, కించాయిపుట్టు అంబేద్కర్ యూత్ అధ్యక్షులు రొబ్బ సాయికిరణ్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు, గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణభారతిలో ఘనంగా సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్స్ ప్రారంభం





**ఒలింపిక్ లక్ష్యాలతో ముందుకు సాగాలి ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 24 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఆదివారం స్వర్ణభా రతి ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమ య్యాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జీవీఎంసీ కమిషనర్ , అదనపు కమిషనర్ పి. నల్లనయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణ బాబు మాట్లాడుతూ విశాఖ నగరం భవిష్య త్తులో ప్రపంచ స్థాయి క్రీడలకు వేదికగా నిల వాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఒలింపిక్ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు జీవీఎంసీ చేపట్టిన ఈ సమ్మర్ క్యాంప్స్ ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.గత కొన్నేళ్లుగా వివిధ కారణాలతో నిలిచిపోయిన వేసవి క్రీడా శిబిరాలను ఈసారి విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నందుకు జీవీ ఎంసీ అధికారులను అభినందించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడల్లో ప్రోత్సహించా లని కోరారు. విశాఖను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిది ద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుం దని చెప్పారు.జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ నగరంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మే 25 నుంచి జూన్ 6 వరకు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు శిబిరాలు కొనసాగనున్నాయని చెప్పారు. ప్రభుత్వ సెలవుల కారణంగా మే 29, 31 తేదీల్లో శిక్షణ ఉండదన్నారు.ఈ శిబిరాల్లో 486 మంది కోచ్‌ల పర్యవేక్షణలో 12,036 మం ది విద్యార్థులు 41 క్రీడాంశాల్లో శిక్షణ పొందను న్నట్లు వెల్లడించారు. పాల్గొనే విద్యార్థులకు ప్రతిరోజూ గుడ్డు, బిస్కెట్లు, పప్పుచెక్కి, తాగు నీరు అందించడంతో పాటు ప్రత్యేకంగా మజ్జిగ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి వి ద్యార్థికి టీ-షర్ట్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అంద జేయనున్నట్లు పేర్కొన్నారు.క్రీడాకారులకు అవసరమైన సామాగ్రి, వైద్య సదుపాయాలు, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు అన్ని శిక్షణా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ స్పష్టం చేశారు. జోనల్ కమిషనర్లు శిబిరాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బాక్సింగ్, కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వెయిట్ లిఫ్టింగ్ లో పతకాలు సాధించిన సిహెచ్. సుదర్శన్ రావు, పి. రోహిత్, రవీంద్రలను ఘనంగా సత్క రించారు. అనంతరం ఎమ్మెల్యే, కమిషనర్ తదితరులు షటిల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకా రులకు ఉత్సాహాన్నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు, ఇన్‌ఛార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ. అప్పలరాజు, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సీనియర్ ఒలింపియన్ మాణిక్యాలరావు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత సూర్యనారాయణ, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఉషా, జీవీఎంసీ అధికారులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బాలికలకు సమ్మర్ క్యాంపు.

**బాలికలలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసే దిశగా శిక్షణ కార్యక్రమం.**

**ఏ టి డబ్ల్యూ ఓ జయ నాగలక్ష్మి.**



**చింతపల్లి పెన్ పవర్ మే 24.** మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నేటి నుంచి ( సోమవారం) నుంచి బాలికలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశామని చింతపల్లి ఏ టి డబ్ల్యూఓ జయ నాగలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బాలికల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు పది రోజులపాటు సమ్మర్ క్యాంపు ని జిల్లా కలెక్టర్ నిశాంతి ఆదేశాలతో సమగ్ర శిక్ష అధికారులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. 8 9 10 తరగతి విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపుకు హాజరు కావాలని ఆమె కోరారు. పది రోజులపాటు శిక్షణ నిచ్చే ఈ క్యాంపులో బాలికలకు ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, పెయింటింగ్, మ్యూజిక్, డ్యాన్స్, క్రీడలు, ఫిట్నెస్, యోగ, మెడిటేషన్, లైఫ్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, డిస్పేన్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు చక్కని భోజనం వసతి ఏర్పాటు చేశామన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థులు ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# జూన్ 12 నుంచి మన వార్డులో మన ఆదిరెడ్డి

**వారానికి రెండు వార్డులు అధికారులతో సమీక్షలు**

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం పెన్ పవర్ మే 24:**కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు కూటమి పార్టీల క్యాడర్‌ను బలోపేతం చేయాలనే లక్ష్యంతో "మన వార్డులో మన ఆదిరెడ్డి" పేరుతో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. జూన్ 12 నుంచి వారానికి రెండు రోజులు రెండు వార్డుల్లో పర్యటిస్తూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షలు, కార్యకర్తలతో ముఖాముఖి, కార్యకర్త ఇంట్లో రాత్రి బస, శానిటేషన్ పరిశీలనలు నిర్వహిస్తానని వెల్లడించారు. తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెషన్ హాల్ లో సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన జిల్లాల సమీక్షలో రాష్ట్రంలో నియోజకవర్గాల ర్యాంకింగ్‌లో సిటీ మొదటి ఆరు స్థానాల్లో నిలిచిందన్నారు. తన ఒక్కడి వల్ల రాజకీయ వ్యవస్థ నడవదని, కూటమి క్యాడర్ కృషి ఉందన్నారు. డ్రైనేజీ, రోడ్లు, నీటి శానిటేషన్ సమస్యలపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మన వార్డు కార్యక్రమంలో భాగంగా కార్యకర్త లేదా నాయకుడి ఇంట్లో రాత్రి బస చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. ప్రాంతాన్ని బట్టి వ్యాపారులు, మహిళలు, డాక్టర్లు తదితర వర్గాలతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ఓట్ల కోసం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం, కూటమి క్యాడర్‌ను బలోపేతం చేయడానికే చేపడుతున్నామన్నారు. నగరంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకత్వాన్ని కలుపుకుంటూ సుమారు 300 రాజకీయ పదవులు ఇచ్చిమన్నారు. రూ.5.07 కోట్ల సీఎంఆర్ ఎఫ్ సహాయం :

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు రూ.5,07 కోట్ల విలువైన 596 చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. ఇంకా రూ. 2,80 కోట్ల విలువైన 138 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్లు మంజూరు అవుతున్నాయన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం పుష్కర ఘాట్ నుంచి బోటు ద్వారా కోట్లింగాల రేవు, నల్లా ఛానల్ ప్రాంతాల్లో గోదావరి కాలుష్యం, పుష్కర పనులను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో పుష్కర పనులపై సమీక్ష నిర్వహిస్తాన్నారు. మే 27, 28 తేదీల్లో డిజిటల్ మహానాడు న్ని సిటీలో 10 క్లస్టర్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో బూత్ ఏజెంట్లు, యూనిట్ ఇంచార్జులు, కుటుంబ సాధికారత సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

పుష్కర ఘాట్ పనుల కాంట్రాక్టర్ పై ఆగ్రహం :

కొత్తగా వేస్తున్న స్టోన్స్ జారుతున్నాయని అడగ్గా కాంట్రాక్టర్ తమతో ఇష్టానుశారంగా మాట్లాడం పై మరోసారి నోరు జారితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజస్థాన్ నుంచి తెచ్చిన స్టోన్స్ నీరు పడితే జారుతున్నాయని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి మాత విగ్రహం ఎదురుగా ఫౌంటెన్ అవసరం లేదన్నారు. ఈ విషయాన్ని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె అసహనం వ్యక్తం చేశారన్నారు. ఈ మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు , నక్కా చిట్టిబాబు, కాశీ నవీన్ కుమార్, , అత్తి సత్యనారాయణ, ఉప్పులూరి జానకీ రామయ్య, నిమ్మలపూడి గోవింద్, ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, సయ్యద్ అప్పుర్సీ, జక్కంపూడి అర్జున్, , కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, అరుగు ధన్‌రాజ్, , కోసూరి చండీప్రియ, బేసరి చిన్ని, మీసాల నాగమణి, తుల్లి పద్మ, , మోతా నాగలక్ష్మి, బత్తుల కిరణ్‌బాబు, కోర్పు రామారావు తదితరులు పాల్గొన్నారు

# దక్షిణంలో జనసేనకు పెరుగుతున్న ఆదరణ.

**60 కుటుంబాలు పార్టీలో చేరిక**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 24 :**దక్షిణ నియోజకవర్గంలోని 37వ వార్డులో వైఎస్సార్‌సీపీతో పాటు వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన 60 కుటుంబాలు ఆదివారం జనసేన పార్టీలో చేరాయి. జబ్బర్ తోట, రెల్లివీ ధి, పెయిందొరపేట ప్రాంతాలకు చెందిన కుటుం బాలు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సభ్యత్వం స్వీకరించాయి.37వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు గరికిన రవి ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్గొని పార్టీలో చేరిన వారికి కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల ఆకర్షితులై జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయా లకు మద్దతుగా పార్టీ సభ్యత్వం స్వీకరించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజా సేవ లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, పార్టీ లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని తెలిపారు. ప్రజల సమస్య ల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.వాసుపల్లి సత్యం, చెన్నా పైడిరాజు, కంబాల కిషోర్ కుమార్, మీసాల మురళి, కాసారపు మధు, ఆర్జీ రాంప్ర సాద్, మునగాడ పవన్ కుమార్, బొమ్మలహరి, చిరంజీవి, తులసి తదితరులు తమ అనుచరు లతో కలిసి జనసేన పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ వుడా చైర్మన్ , దక్షిణ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం...!

**వడదెబ్బతో మృతి చెందినట్లు పోలీసుల విచారణ**



**కొయ్యూరు, పెన్ పవర్ మే 24:**ఎర్ర కొండమ్మ తల్లి ఆలయ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం. మండలంలోని డౌనూరు శ్రీ శ్రీ శ్రీ ఎర్ర కొండమ్మ తల్లి ఆలయ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కొయ్యూరు సీఐ శ్రీనివాస్ ఎస్ఐ కిషోర్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ వర్మ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి ఈ వ్యక్తి ఎండ తాకిడికి సొమ్మసిల్లి పడిపోయి మృతి చెందినట్లు తెలిపారు. ఈ వ్యక్తి ఎవరనేది ఇంకా తెలియ రాలేదు ఎవరికైనా ఈ వ్యక్తి గురించి తెలిసినట్లయితే కొయ్యూరు పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని వారు కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు9440904218, ఎస్సై కిషోర్ వర్మ 9440904241 నెంబర్లకు సంప్రదించాలని వారు తెలిపారు.

## మహానాడును విజయవంతం చేయాలి

- స్థానిక ఎన్నికలకు పార్టీని బలోపేతం చేసుకునే మంచి అవకాశం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**రావులపాలెం పెన్ పవర్ మే 24:**రావులపాలెం తెలుగు దేశం క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 27, 28 తేదీల్లో క్లస్టర్ స్థాయిలో నిర్వహించనున్న మహానాడును విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహానాడు సన్నాహక సమావేశంలో ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి మహానాడును క్లస్టర్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలపై చర్చించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. క్లస్టర్ వారీగా పార్టీని మరింత బలపరచి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు సూచించారు.గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యవస్థలు దెబ్బతిన్నాయని, వాటిని తిరిగి గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.గ్రామాలు, నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీని కూడా సమర్థంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈసారి "స్త్రీ శక్తి" థీమ్‌తో మహానాడు నిర్వహిస్తున్నందున మహిళలు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలని కోరారు. కుటుంబ సాధికార సారధులు, బూత్ ఇంఛార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీలు, క్లస్టర్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో మెగా రక్తదాన శిబిరం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 24:** అదానీ గ్రూప్స్ చైర్మన్ గౌతమ్ అదానీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అదానీ ఫౌండేషన్, స్నేహ ఎంటర్‌ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో జగ్గంపేట అంబేద్కర్ నగర్ లో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. శ్రీ స్నేహ ఎంటర్‌ప్రైజెస్ కార్యాలయ ప్రాంగణం, అంబేద్కర్ నగర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో జరిగిన ఈ శిబిరాన్ని జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ గౌతమ్ అదానీ జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. స్నేహ ఎంటర్‌ప్రైజెస్ అధినేత పాలకుర్తి సురేష్ మాట్లాడుతూ గౌతమ్ అదానీ జన్మదినాన్ని పురస్కరించుకుని అదానీ ఫౌండేషన్‌తో కలిసి ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం మాకు గర్వకారణం. ఒక వ్యక్తి చేసే రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాతలకు రెడ్ క్రాస్ సర్టిఫికెట్, రూ.50 వేల ఇన్సూరెన్స్, ఆదాని ఫౌండేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో అదానీ సిమెంట్ స్టేట్ హెడ్ నారాయణ శెట్టి శ్రీనివాస్, స్టేట్ టెక్నికల్ హెడ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో రెండవ రోజు ఆపరేషన్ క్లీన్ స్వీప్ విజయవంతం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ రెండవ రోజు నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు ఆదివారం విజయ వంతంగా నిర్వహించారు.

పట్టణంలో 12వ వార్డులో స్థానిక నగర పంచాయతీ ఆఫీసు నుండి పోలీస్ స్టేషన్ వరకు, రోడ్లు పూర్తిగా శుభ్రపరచి అక్కడ గల చెత్తను పురపాలక సంఘ డంపింగ్ యార్డ్ కు తరలించారు. సుమారుగా 500 మీటర్ల పొడవు కలిగిన రోడ్డును చెత్త, దుమ్ము హోలీ లేకుండా శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇంచార్జ్ జి.వి.ఆర్. శేఖర్ , నాయకులు సామంతుల గోపి , కోరాడ కృష్ణ , వార్డు శానిటేషన్ సెక్రటరీలు, సానిటరీ మేస్త్రీలు, కార్యాలయపు సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కలు కాదు అడవులను పెంచాలి



**గండేపల్లి,పెన్ పవర్,మే24:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: పెరుగుతున్న వాతావరణ పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ మొక్కలు కాదు అడవులను పెంచాలి అని క్యాంపస్ ఇన్చార్జి మాడపాటి భాస్కర చంద్రారెడ్డి అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్లాంట్ డ్రైవ్ కు భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ మాట్లాడుతూ

తరువులు జగతితికే గురువులు అని

మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది.. ఎదిగిన కొద్దీ ఒదగమని అర్థమందులో ఉంది...అన్న సినీ గేయంలో భావాన్ని మనం అనుసరించాలని మొక్క నుండి ఏ పాఠం నేర్చుకోకుండా.. విజ్ఞాన వంతులైన మనుషులు తమ తమ స్వార్థ ప్రయోజనాలకోసం విషక్షణారాహితంగా వాటిని నరికివేసి పచ్చని అడవులను నాశనం చేసి కాంక్రీట్ జంగిల్ లను సృష్టిస్తున్నారు... పుట్టింది మొదలు మరణించే వరకూ ప్రతి సందర్భంలోనూ తరువులే మనకు ఆదరువు అని తెలిసినా అడవులు నరికివేయడం చూస్తున్నాం..అందుకే వాతావరణ మార్పులతో వేసవి నిప్పుల కొలిమిగా మారిపోయింది.. రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలతో విలవిల్లాడుతున్న పశు పక్ష్యాదులు,ముఖ్యంగా జనం ఎండ వేడి తాళలేక పిట్టల్లా రాలిపోతున్నారు..ఎన్నడు లేనివిధంగా ముసలివారు కాదు యువకులు సైతం మరణించడం ఆందోళన కలిగిస్తుంది. ఈ వాతావరణ పరిస్థితులకు కారణం మానవుల స్వార్థం..విషక్షణ లేకుండా అడవులు నాశనం చేయడమే అని అందరికీ తెలిసిన నగ్నసత్యమే.. అయినప్పటికీ తేలుకుట్టిన దొంగల్లా ఎవరికివారు మౌనం వహిస్తున్నారు.. ఇప్పటికైనా కళ్ళుతెరిచి ప్రతీ ఒక్కరూ ప్రతి పూనాలి.. మొక్కలు నాటి భూమిని కాపాడుకుందాం..ప్రభుత్వంతో కలిసి వన అభ్యుదయం మన అభ్యుదయం అని భావించి మొక్కలు పెంచుదాశీ.. వ్యక్తిగతంగా..స్వచ్ఛంద సంస్థల ద్వారా పారిశ్రామిక,విద్యా సంస్థల ద్వారా యువతను భాగస్వాములుగా చేసి మొక్కలు నాటే కార్యక్రమాలు మొక్కు బడి గా కాకుండా త్రికరణ శుద్ధిగా ఆచరిద్దాం..మొక్కే మన భావితరాల భవితకు ఆదారం అని కనువిప్పుకలిగేలా అందరినీ మేల్కొలుపుదాం.. తరువు బరువు కాదు..మన భవిష్యత్ కు ఆదరువు అని గ్రహించి.. భాస్కర్ రెడ్డి చెప్పినట్లు అందరూ మొక్కలు కాదు పెద్ద ఎత్తున అడవులను పెంచాలి.. అని వృక్షో రక్షతి రక్షితః అంటూ గంగాధర్ పిలుపునిచ్చారు

## ఈ నెల 27, 28 తేదీల్లో జగ్గంపేటలో డిజిటల్ మహానాడు



**జగ్గంపేట, పెన్ పవర్, మే 24:** స్థానిక రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలో గల జగ్గంపేట, కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల బూత్ కమిటీ, యూనిట్ ఇంచార్జ్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఇంధనం పొదుపు దేశానికి మేలుకొలుపు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఈ ఏడాది మహానాడును డిజిటల్ మహానాడుగా నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా మే 27, 28 తేదీల్లో జగ్గంపేట క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో జగ్గంపేట క్లస్టర్ సంబంధించి డిజిటల్ మహానాడు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అమరావతి వేదికగా సీఎం చంద్రబాబు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొనే మహానాడును ఇక్కడ ఎల్ ఈ డి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తామని క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ టీడీపీ అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, కాట్రావులపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్‌లు వేములకొండ జోగారావు, పిలా మహేష్, గెద్దాడ సత్యవేణి, మారిశెట్టి గంగాధర్, నాండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, బూత్ కమిటీ ఇంచార్జ్‌లు వైభోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, నేదురి గణేష్ , ముత్యాల సత్యనారాయణ, బండారు నాని, బిక్కిన బాబి, దేగల సత్తిబాబు,రీస్ రమణ, ముక్కా పాలు బాబు, కె చిన్ని, వాకా గోవింద్ రెడ్డి, ఈర్ల శ్రీను, తుమ్మల కిషోర్, గొర్రెలవీరబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం దుకాణదారులు భక్తులకు ఇబ్బంది కలిగించవద్దు!



**బకాయిలు వెంటనే క్లియర్ చేయాలి:**

**ఈవో నల్లం సూర్యచక్రధరరావు,**

**అన్నవరం మే 24 పెన్ పవర్:**కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కొండపైన, కొండ కింద ఉన్న షాపుల లైసెన్స్ దారులతో ఈవో నల్ల సూర్య చక్రధరరావు ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లం సూర్యచక్రధరరావు పాల్గొని దుకాణదారులకు పలు కీలక సూచనలు చేశారు.

?ఈ సందర్భంగా నల్లం సూర్యచక్రధరరావు మాట్లాడుతూ... వ్యాపారస్తులు వేలం పాటల్లో పోటీ పడి మరీ భారీ ధరలకు షాపులను పాడుకుని, ఆ తర్వాత ఆ భారాన్ని భక్తులపై వేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. రాబోయే రోజుల్లో దేవస్థానం షాపుల వేలం పాటలు నిర్వహించేటప్పుడు, పాత లైసెన్స్ దారులు విచక్షణతో వ్యవహరించి తక్కువ ధరకే పాటలు దక్కించుకునేలా చూసుకోవాలన్నారు. తద్వారా భక్తులకు సరసమైన ధరలకే వస్తువులను అందించి, వారిని ఇబ్బంది పెట్టకుండా ఉండే అవకాశం ఉంటుందని సూచించారు. అలాగే దేవస్థానానికి చెల్లించాల్సిన అద్దె బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.

అనంతరం దేవస్థాన ఈవో మాట్లాడుతూ... స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యాల విషయంలో రాజీ పడేది లేదని, భక్తుల నుండి షాపుల నిర్వాహకులపై ఎలాంటి కంప్లైంట్లు (ఫిర్యాదులు) రాకూడదని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులతో అత్యంత మర్యాదగా ప్రవర్తించాలని,

ఈ సమావేశంలో దేవస్థాన ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు కొండపైన, కొండ కింద ఉన్న దుకాణాల లైసెన్స్ దారులు, పాల్గొన్నారు.

## వెన్నా శివ ఆధ్వర్యంలో వైభవంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదిన వేడుకలు....





**శంఖవరం, మే 24 పెన్ పవర్ :**-కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలం కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఘనంగా, వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని "హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం" అంటూ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా వెన్నా ఈశ్వరుడు (శివ) మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నియోజకవర్గ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్నారని,ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకత్వ గుణాలు ఆమె ప్రత్యేకత అని కొనియాడారు.ఆమె తన భర్త దివంగత నేత రాజన్న ఆశయాలను కొనసాగిస్తూ,వాటిని నెరవేర్చే దిశగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసిలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,నాయకులు కేలంగి జన,గాబు శివ,కొయ్యా రమణ,నీటి సంఘం ప్రెసిడెంట్ దేశీలింక వెంకటరమణ,నక్కా శ్రీను,అమజాల రామకృష్ణ, బైపిన విజయ్,లారీ యూనియన్ ప్రెసిడెంట్ గౌతు కన్నారావు, గజ్జి సత్య నారాయణ, నాయుడు బుజ్జి, నాయుడు ఈశ్వరావు, నాయుడు సూరిబాబు, అలపు సత్తిబాబు, ఎద్దు లోవరాజు, మచ్చా రాజు, పెనుపోతుల అబ్బులు కర్రి బుజ్జి, చోడపునిది బాబ్జి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రధ సేవ



**అన్నవరం మే 24 పెన్ పవర్:**కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామి వారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రధ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు,

దామోర్ల కృష్ణారావు, గణపతి, దేవస్థానం అధికారులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# వాడపల్లి వెంకన్న సన్నిధిలో భక్తుల సందడి





- నిత్య అన్నదానానికి రూ.1,00,116 విరాళం
- ఆలయ పార్కింగ్, రహదారుల పరిశీలన

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 24:** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం ఆదివారం భక్తజన సందోహంతో కళకళలాడింది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోవడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా రాజమండ్రి ఎ.వి. అప్పారావు రోడ్డు ప్రాంతానికి చెందిన పరుచూరి గోపాలకృష్ణ, లక్ష్మీకుమారి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ. 1,00,116 నగదును నిత్య అన్నదానానికి విరాళంగా సమర్పించారు.విరాళం అందించారు .ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, అసిస్టెంట్ అధికారి వై. శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.అనంతరం పంచాయతీరాజ్ శాఖ ఈఈ రామకృష్ణ, డీఈ రాంబాబు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్యచక్రధరరావుతో కలిసి దేవస్థానం పరిధిలోని పార్కింగ్ స్థలాలు, రహదారులను పరిశీలించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు సమాచారం.




## అన్నవరం వచ్చే భక్తులకు గుడ్ న్యూస్:

**అత్యాధునిక వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఈవో సూర్యచక్రధరరావు**



**అన్నవరం మే 24 పెన్ పవర్:**కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం మరో వినూత్న సదుపాయం అందుబాటులోకి వచ్చింది. స్వామివారి దర్శనానంతరం అన్నదాన ప్రసాద వితరణ శాలకు విచ్చేసే వేలాది మంది భక్తుల దాహార్తిని తీర్చేందుకు దేవస్థానం అధికారులు ఒక అత్యాధునిక వాటర్ చిల్లర్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ నూతన ప్లాంట్‌ను ఆదివారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) నల్లం సూర్యచక్రధరరావు రిబ్బన్ కట్ చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఈవో నల్ల సూర్య చక్రధరరావు మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు:

బ్లూ స్టార్ 5 టి ఆర్ ఆన్‌లైన్ చిల్లర్: దేవస్థానంలో ప్రతిష్టాత్మక బ్లూ స్టార్ కంపెనీకి చెందిన 5 టి ఆర్ ఆన్‌లైన్ చిల్లర్ మిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

**స్వచ్ఛమైన చల్లని మంచినీరు:**
ఈ అత్యాధునిక సాంకేతికత కలిగిన మిషన్ సాధారణ ఆరో వాటర్‌ను క్షణాల్లో చల్లని మంచినీరుగా మారుస్తుంది.
నిత్య అన్నదానానికి విచ్చేసే భక్తులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా, నిరంతరాయంగా చల్లని, స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ఈ ప్లాంట్‌ను రూపొందించారు.
?ఎండల తీవ్రత దృష్ట్యా కొండపైకి వచ్చే భక్తులకు ఈ చల్లని తాగునీటి సదుపాయం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని, భక్తుల సౌకర్యార్థం దేవస్థానం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రముఖ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గొంతిన సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మే 24:**ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు మాజీ సొసైటీ అధ్యక్షులు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నియోజకవర్గంలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ,అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్న ఆమె నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోందని ప్రశంసించారు.సేవాభావంతో కూడిన పాలనతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గంటా నాగేశ్వరావు, గంటా చంటిబాబు,లింగంపల్లి వెంకటేశ్వరరావు,దార్లంక వీర్రాజు,గీశాల రాజుబాబు,పందుగుల రాము, అల్లం వెంకటేశ్వర్లు,చనుబోయిన కృష్ణ,కింతాడ యతిమాని,తొర్ల విజయేంద్ర,గంపా సత్తిబాబు,పంది సూరిబాబు,వనుము నూకరాజు,చీకట్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేవలో మనసు ఎంత ముఖ్యమో...



**ఆసేవలో నిజాయితీ అంతకంటే ముఖ్యం సూర్యోదయం సంస్థ**

**శంఖవరం మే 24 పెన్ పవర్ :** వనిమిన నాగబాబు కుసుమ దంపతుల యొక్క కుమారుడు సాక్షిత్ పుట్టినరోజు సందర్భంగా సూర్యోదయ సంస్థకు ఉదారంగా రూ. 8000 విరాళంగా అందించడం ఎంతో అభినందనీయం. ఆ విరాళాన్ని సంస్థ నీతి, నిజాయితీ మరియు పారదర్శకతతో వినియోగించి, అవసరమైన సేవా కార్యక్రమాలకు రూ. 3000 మాత్రమే ఖర్చు చేసి, మిగిలిన రూ. 5000 మొత్తాన్ని తిరిగి వారి కుటుంబానికి అందించడం సూర్యోదయ సంస్థ విలువలకు నిదర్శనం. సేవ చేయడమే కాకుండా, ప్రతి రూపాయి ప్రజల నమ్మకానికి ప్రతీకగా భావిస్తూ బాధ్యతతో వ్యవహరించడం సూర్యోదయ సంస్థ ప్రత్యేకత. ఇలాంటి నిజాయితీ గల సేవా దృక్పథం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది. "సేవలో మనసు ఎంత ముఖ్యమో సేవలో నిజాయితీ అంతకంటే ముఖ్యమైనది" అనే సందేశాన్ని సూర్యోదయ సంస్థ మరోసారి చాటిచెప్పింది. సాక్షిత్ సేవా మనసుకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయన మరెన్నో సేవా కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని సూర్యోదయ కుటుంబం ఆకాంక్షిస్తోంది.

## జేఎన్టీయూకే ఎన్‌సీసీ క్యాడెట్లకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసుల సూచన**






**కాకినాడ, పెన్ పవర్,మే 24:**కాకినాడ జిల్లా ఇంచార్జి ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచే లక్ష్యంతో జేఎన్టీయూ అల్యూమ్ని ఆడిటోరియంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఈగల్ టీమ్ అధికారులు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, క్షణికానందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. క్రమశిక్షణకు ప్రతీకలైన ఎన్‌సీసీ క్యాడెట్లు డ్రగ్స్ నిర్మూలనలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.తమ కళాశాలల్లో, స్నేహితుల్లో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. డ్రగ్స్ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసినా భయపడకుండా 1972 టోల్ ఫ్రీ నెంబర్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.మత్తు పదార్థాల మహమ్మారిని సమాజం నుంచి పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన అధికారులు, చివరగా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడతామని క్యాడెట్లతో ప్రతిజ్ఞ చేయించారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విత్తన గుళికలు తయారు చేసుకోవాలి

- రైతులకు అవగాహన కల్పించిన యూనిట్ సిబ్బంది






**కొత్తపేట, పెన్ పవర్, మే24:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట డివిజన్ వానపల్లి యూనిట్ పరిధిలోని బిల్లకుర్రు గ్రామంలో రైతులకు విత్తన గుళికల తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎన్ఎఫ్ఏ రాధిక ఆధ్వర్యంలో యూనిట్ సిబ్బందికి, రైతులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు, తక్కువ వర్షపాతం కారణంగా విత్తనాలు సరిగా మొలకెత్తక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా విత్తన గుళికలు ఉపయోగపడతాయని వివరించారు.విత్తన గుళికల ద్వారా వర్షాలు కురిసినప్పుడు విత్తనం పాడవకుండా ఉండటంతో పాటు పక్షులు, కీటకాల నుంచి రక్షణ లభిస్తుందని చెప్పారు.అలాగే నీటిని నిల్వ ఉంచే గుణం పెరిగి మొలక శాతం అధికమవుతుందని పేర్కొన్నారు.
విత్తన గుళికలు సుమారు ఆరు నెలల వరకు సురక్షితంగా నిల్వ ఉండే అవకాశం ఉండటంతో ప్రతి రైతు వాటిని తయారు చేసుకుని పొలాల్లో వినియోగించాలని సూచించారు.రైతులు వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని ఆధునిక పద్ధతులను అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంటి వెంకట్ ప్రసాద్, శాంతి, ఐసిఆర్పి శ్రీలక్ష్మి, సునీత, అనిత, సుధ, సుశీల, రూప తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో రైతు ఖరీఫ్ సాగుకు సమాయత్తం అవగాహన సదస్సులు.

- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మే 25 నుంచి 30 వరకు గ్రామాల వారీగా రైతు సదస్సులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 24:** మండలంలో వచ్చే ఖరీఫ్ సీజన్-2026కు రైతులను సాగుకు సమాయత్తం చేసేందుకు ఏలేశ్వరం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మే 25 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల వారీగా సన్నద్ధత సమావేశాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఒక ప్రకటనలో ఆదివారం ప్రకటించారు. వ్యవసాయ శాఖ కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు రెండు గ్రామాల్లో సమావేశాలు జరుగుతాయి.
ఈ సమావేశాల్లో ఖరీఫ్ పంటల సాగు, విత్తనాల లభ్యత, ఎరువులు, సబ్సిడీ పథకాలు, పంట రుణాలు, వాతావరణ ఆధారిత సాగు యాజమాన్య పద్ధతులు, డ్రిప్/స్ప్రింక్లర్ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పిస్తారు. అలాగే రైతు భరోసా, ఉచిత పంటల బీమా, యాంత్రీకరణ పథకాల దరఖాస్తు ప్రక్రియను వివరిస్తారు.
షెడ్యూల్ వివరాలు:
25వ తేదీ. తూర్పు లక్ష్మీపురం సచివాలయం, సి.రాయవరం ఎం ఏ ఓ.ఆఫీస్,26న మర్రి వీడు సచివాలయం, జె.అన్నవరం సచివాలయం,27న లింగంపర్తి రైతు సేవా కేంద్రం,భద్రవరం రైతు సేవా కేంద్రం,29నపేరవరంసచివాలయం,సిరిపురంరైతు సేవాకేంద్రం,30వతేదీనపెద్దనాపల్లిసచివాలయం, యర్రవరంరైతు సేవా కేంద్రాలు లో సంబంధిత గ్రామాల రైతులు, కౌలు రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆ ప్రకటన కోరారు. సకాలంలో సాగు ప్రణాళిక వేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని ఎంఏవో సూచించారు.

## వెదుళ్ళమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులు పరిశీలన



**సీతానగరం, పెన్ పవర్, మే:24:**సీతానగరం మండలంలోని 31 ఈనెల చిన కోండేపూడి గ్రామదేవత వెదుళ్ళమ్మ జాతరలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాతర ఉత్సవకమిటీ వారికి నార్త్ జోన్ డిఎస్పి జీవన శనివారం సూచించారు. అనంతరం
గ్రామ దేవత వెదుళ్ళమ్మ అమ్మవారిని
డి ఎస్పీ జీవన కొరుకోండ సీఐ ఎస్ వి.వి. ఎస్ మూర్తి ఎస్సై బి. వినయ్ ప్రతాప్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం కమిటీ సభ్యులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం లేకుండా జాతర కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలంటూ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాణాసంచా కాల్చ రాదన్నారు. అసాంఘిక కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని కరాఖండిగా తెలిపారు. 31న నైవేద్యాలు కారణంగా గ్రామంలోకి వచ్చే ఇతర ప్రాంతాల వారి వాహన రాకపోకలు ఏవిధంగా జరపాలి ఎక్కడ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలి అనేది జాతర కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని జాతర కమిటీ సభ్యులకు అధికారులు సూచించారు.

## కీర్తి వెంకట సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు....



**శంఖవరం మే 24 పెన్ పవర్ :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి వెంకటసుభాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కీర్తి వెంకటసుభాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేళంగి బుచ్చిరాజు,కేళంగి సూర్యారావు,మోర్త ప్రకాశరావు, కండిపల్లి రాజు, వాసంశెట్టి సూర్యఅర్జున్, పిల్లా శ్రీను, పిల్లా అప్పారావు, మోర్త కన్నయ్య, బత్తిన సత్తిబాబు, నామా బుజ్జి, కలిదిండి లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం కేకే రెసిడెన్సి లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఎస్ఐఆర్' అవగాహన సదస్సు విజయం....



**అన్నవరం , పెన్ పవర్ మే 24 :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఎస్ఐఆర్' అవగాహన సదస్సు విజయం మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిని ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజా ప్రతినిధులకు 'ఎస్ఐఆర్' స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా, కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు దాట్ల సూర్యనారాయణ రాజు, కాకినాడ జిల్లా టాస్క్ ఫోర్స్ హెడ్ బి.వి. చౌదరి ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు ఢ టాస్క్ ఫోర్స్ సభ్యులు వమ్మి రఘురాం, తుని నియోజకవర్గ పరిశీలకులు ఢ టాస్క్ ఫోర్స్ సభ్యులు వాసిరెడ్డి జగన్నాథం (జమీల్), ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్సార్ సీపీ నాయకులకు బిఎల్ఏలకు, ప్రజాప్రతినిధులకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.
ఈ అవగాహన సదస్సుకుఅన్నవరం గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా వాణిజ్య విభాగం అధ్యక్షులు అడపా సోమేష్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు సరమర్ల మధు, శంకవరం మండలం కన్వీనర్ నరాల శ్రీనివాస్, ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు సకురు గుర్రాజు కాకినాడ జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి,గ్రామ స్థాయి, నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ సీపీ బిఎల్ఏలు, ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి, కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు.

# ఒక మిస్ కాల్‌తోనే వైద్యం ఇంటి ముంగిటకు






- రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోగ్య విప్లవం
- రూ.10 లక్షలతో మూడు ఉచిత వైద్య రవాణా ఎలక్ట్రిక్ ఆటోలు ప్రారంభం

**రామచంద్రపురం/కాజులూరు, పెన్ పవర్ మే 24:**
రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేపడుతున్న ఆరోగ్య సేవలు మరో ముందడుగు వేశాయి. ఇప్పటికే కియా సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మూడు కంటైనర్ క్లినిక్‌లకు అనుబంధంగా, పేద ప్రజలను ఉచితంగా ఆసుపత్రులకు తరలించేందుకు రూ.10 లక్షల వ్యయంతో మూడు ఎలక్ట్రిక్ ఆటోలను ఆదివారం మంత్రి సుభాష్ ప్రారంభించారు. ద్రాక్షారామం, కాజులూరు, కే.గంగవరం మండలాల్లో ప్రారంభించిన ఈ సేవల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి.

**"ఒక మిస్ కాల్ చాలు"... ఇంటి వద్దకే వైద్య రవాణా**

ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సులభంగా అందించేందుకు ప్రతి కంటైనర్ క్లినిక్‌కు ప్రత్యేక ఫోన్ నంబర్లను కేటాయించారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రికి రావడానికి ఇబ్బంది పడితే సంబంధిత నంబర్‌కు ఒక మిస్ కాల్ ఇస్తే చాలు... ఎలక్ట్రిక్ ఆటో వారి ఇంటి వద్దకు చేరుకుని ఉచితంగా క్లినిక్‌కు తరలిస్తుంది.

**క్లినిక్‌ల ఫోన్ నంబర్లు:**
కాజులూరు క్లినిక్: 9951221740
కే.గంగవరం క్లినిక్: 9951221750
ద్రాక్షారామం క్లినిక్: 9951221760

**సీఎస్ఆర్ నిధులతో ఆరోగ్య సేవలు**

రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా మంత్రి సుభాష్ కియా సంస్థ ద్వారా సుమారు రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు సమీకరించి మూడు కంటైనర్ ఆసుపత్రులను ఏర్పాటు చేయించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ క్లినిక్‌లు పనిచేస్తున్నాయి.
అదేవిధంగా "డాక్టర్ ఆన్ వీల్స్" పేరుతో సంచార వైద్యశాలను ప్రారంభించి ప్రతిరోజూ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు.

**"గుండెపోటు మరణాలు లేని నియోజకవర్గమే లక్ష్యం"**

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, రామచంద్రపురం నియోజకవర్గంలో గుండెపోటు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా పలు ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అధునాతన స్టెతస్కోప్ ద్వారా గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించే సదుపాయం కల్పిస్తున్నామన్నారు.
రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ఇప్పటికే రూ.16 లక్షల సీఎస్ఆర్ నిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో డయాలసిస్ యూనిట్ నిర్మాణం కొనసాగుతోందని చెప్పారు. భవిష్యత్తులో కార్పొరేట్ స్థాయి

**ప్రజల ప్రశంసలు**

పేదల ఆరోగ్యాన్ని కేంద్రబిందువుగా చేసుకుని మంత్రి సుభాష్ చేపడుతున్న సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను ఇంటి ముంగిటకు తీసుకురావడం ఆదర్శవంతమైన కార్యక్రమమని కొనియాడుతున్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సహారా ఎన్జీవో ప్రతినిధి సాహిత్ గౌడ్ తాడూరి, వైద్యులు పద్మిని, అనూష, లలిత కరుణ, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, ఏఎంసీ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదినోత్సవ వేడుక.





ఏలేశ్వరం టౌన్ టిడిపి కార్యాలయంలో యువ నాయకులు బొదిరెడ్డి గోపి, టౌన్ అధ్యక్షులు మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు

**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 24:** ఏలేశ్వరం టీడీపీ పట్టణ కార్యాలయంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి నాయకులు మూది నారాయణ స్వామి, బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. 'హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం' అంటూ నినాదాలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పట్టణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టెం పెదకాపు, మామిడి లలిత, రుచి రమేష్, ఎండగుడి నాగబాబు, పెంద్ర శ్రీను, కోణాల వెంకటరమణ, వాగు రాజేష్, కోట్ల రాయుడు చిన్న తదితరులు పాల్గొన్నారు.

**లింగంపర్తి గ్రామంలో,**

లింగంపర్తిలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించాయి. మండలం పరిధి లింగంపర్తి గ్రామంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదినాన్ని టీడీపీ, జనసేన శ్రేణులు సంయుక్తంగా నిర్వహించాయి. కేక్ కట్ చేసి మిఠాయిలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, జనసేన నాయకులు పెంటకోట మోహన్, తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నూకతటి ఈశ్వరుడు, నీటి సంఘం ఉపాధ్యక్షులు పెంటకోట కృష్ణ, పెంటకోట సత్తిబాబు, దేవి శ్రీనుతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**పెద్దనాపల్లి గ్రామంలో,**

పెద్దనాపల్లిలో ఎంపీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన సంబరాలు.
మండల పరిధి పెద్దనాపల్లి గ్రామంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి నివాసం వద్ద ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదిన వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. గ్రామ మహిళలు, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. 'హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే మేడం' అంటూ నినాదాలు చేశారు. మండల ప్రజల తరపున ఎంపీపీ బుజ్జి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నేత ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. అలాగే మండలంలో తిరుమాలి, సి.రాయవరం తో సహా 12 గ్రామాల్లో ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించిన కాకినాడ జిల్లా పోలీసులు





**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**కాకినాడ, పెన్ పవర్,మే 24:** కాకినాడ జిల్లా ఇంచార్జి ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పాత నేరస్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేస్తూ, పాత నేర ప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. భూ సెటిల్మెంట్లు, అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు మరియు ఇతర చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతర నిఘా ఉంచుతున్నారని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా పోలీసు యంత్రాంగం హెచ్చరించింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com